గ్రామాల్లో శ్రమదానం చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి : అనంతారంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి : గ్రామాల్లో ప్రజల సహకారంతో శ్రమదానాలు నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చీమలకొండూరులో..

మండలంలోని చీమలకొండూరు గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఐకేపీ సీసీ మల్లేష్, మాజీ సర్పంచ్ జిలుగు కవితసతీష్‌పవన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్, సిబ్బంది దశరథ, నర్సింగ్‌రావు, జహంగీర్, మల్లమ్మ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలి

యాదగిరిగుట్ట రూరల్: స్వచ్ఛతా హీ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్తులందరూ స్వచ్ఛతను పాటించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కర్రె వీరయ్య, పల్లెపాటి మాధవులు, ఏపీఓ లింగంపల్లి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలని ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కర్రె వీరయ్య, పల్లెపాటి మాధవులు, ఏపీవో లింగంపల్లి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ పాల్గొన్నారు.

శేరిగూడెంలో..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని శేరిగూడెంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతోత్సవ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కరెంటోత్ ప్రజ్ఞనాయక్, సరిపల్లి శైలజ, ఏపీఓ ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దండుమల్కాపురంలో..

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ జ్యోతి,ఉపాధి హామీ పథకం ఈసీ రమాదేవి, మాజీ ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, గ్రామస్తులు అశోక్, స్వామి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, సూపరింటెండెంట్ ఎ. లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్లు రాజేశ్, ఆదిత్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఏపీఓ పి.వెంకన్న, ఏపీఎం జానీ, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి వివిధశాఖల ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్ర పరిచారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వరహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.దేవేందర్‌రావు, ఎంపీవో సలీమ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముల్కలపల్లిలో..

తుర్కపల్లి : మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నాగరాజు, కారోబారో శ్రీశైలం యాదవ్, భాగ్య, సుజాత, అంబిక, మంగ, బాలు యాదవ్, ఐలేష్, మధుకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : ప్రభుత్వ విప్



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు మల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిం చారు. అనంతరం తిర్మలగిరిలో ధరావత్ జ్యోతి ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు, యాట పోతును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో శివ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బైసు రాజేష్, డైరెక్టర్‌లు దేశెట్టి చంద్రశేఖర్, శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీహరి నాయక్, మాందాల రామస్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోకు మధు సూధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు నాయక్,తిరుమల కవిత పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

యాదగిరిగుట్ట: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటుతాం : ఎమ్మెల్యే



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జలాల్‌పురం, మెహర్‌నగర్, గౌస్‌కొండ, రాంలింగంపల్లి గ్రామాల్లో హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రాంలింగంపల్లి గ్రామంలో దివీస్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మెహర్‌నగర్‌లో లోలెవల్ బ్రిడ్జిని పరిశీలించి వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వెంటనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేషన్ వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, హెచ్‌ఎండీఏ ఏఈ వెంకన్న, ఏఈలు వెంకన్న, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ డెరెక్టర్లు లాలయ్య, సుర్వి వెంకటేశ్, కుక్క దానయ్య, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ డీఈఈ మనోహర, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ సంధ్యా, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ ఏఈ వెంకన్న, పీహెచ్ ఏఈ లోకేశ్, కృష్ణా, గోదావరి గ్రిడ్‌ల ఏఈలు శ్వేత, కృష్ణ, స్వాతి, తడక వెంకటేశం , భారత లవకుమార్, దానయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూరు : వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మోత్కూరు : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పి.హేమంత్‌కుమార్ అన్నారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మోత్కూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అమరావతి, డెర్మటాలజీ కౌశిక్‌కుమార్, సైకియాట్రిస్ట్ ప్రీతిస్వరూప్, సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : స్వస్త్‌నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, సురక్షిత ప్రసవాలు, రక్తహీనత నిర్మూలనపై మహిళలకు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యత, బాలల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అర్పితారెడ్డి, డాక్టర్ ఉమ, డాక్టర్ వెంకటసాయి, సీహెచ్‌వో వెంకటేషం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ భార్గవి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ సృజన, గైనకాలజిస్ట్ డాక్టర్ సుప్రియ, పీడియాట్రిషన్ డాక్టర్ కవిత, కంటి స్పెషలిస్ట్ డాక్టర్ వాసుదేవ్, ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లాడ్జీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి




మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్ నాయుడు

యాదగిరిగుట్ట: పట్టణంలో ఉన్న లాడ్జీల నిర్వాహకులు పోలీసు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు సూచించారు. గురువారం లాడ్జీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు, గుర్తు తెలియని వ్యక్తులకు ఆధార్, ఫోన్ నంబర్ లేకుండా గదులు ఇవ్వవద్దన్నారు. కొంత మంది అశ్రద్ధ వహిస్తూ మైనర్ వ్యక్తులకు, గుర్తు తెలియని వ్యక్తులకు గదులు ఇస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖచ్చితంగా లాడ్జీలో సీసీ కెమెరాలు, పేరు, అడ్రస్‌కు సంబంధించిన బుక్‌ను మెయింటనెన్స్ చేయాలన్నారు. ఆయన వెంట పట్టణ సీఐ భాస్కర్ ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 27న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ముందు ప్రకటించిన అలైన్‌మెంట్ కాకుండా దాన్ని 28 కిలోమీటర్లు కుదించడంతో పట్టణ మండల కేంద్రాలకు చేరువలో ఉన్న సారవంతమైన వరి, పత్తి పండే భూములు అత్యధికం కోల్పోవాల్సి వస్తుందన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పండు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ



చౌటుప్పల్ : మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి

చౌటుప్పల్ : దసరా పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీ సిబ్బందికి గురువారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, రవీందర్, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండగ సందర్భంగా ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్, పీఏసీఎస్ డైరెక్టర్ సైదమ్మ నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి, జనపాల లక్ష్మణ్, బైకాని నర్సింహ్మా, గట్టు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

మోత్కూరు : రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రబీ సీజన్‌లో 44200 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్‌రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, వేముల బిక్షం, వీరస్వామి, భిక్షం, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదిరతులు పాల్గొన్నారు.

ఓల్డ్ ఏజ్ కిట్స్ అందజేత

తుర్కపల్లి: గోల్డెన్ కేర్ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలో గల సీనియర్ సిటీజన్స్ కు ఎస్ ఐ తక్యూద్దిన్ ఓల్డ్ ఏజ్ కిట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శివకుమార్ పాల్గోన్నారు.

మోత్కూరు : గోల్డెన్ కేర్ కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు ఓల్డ్ ఏజ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని బోగారం, సిరిపురం గ్రామాలకు చెందిన వృద్ధులకు గురువారం రామన్నపేటలోని పోలీస్‌స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు , ఏఎస్ఐ సురేందర్, కానిస్టేబుల్ నర్సింహ, అజ్మత్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూజలు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం ఖైతాపురం లో గురువారం ముత్యాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పబ్బు రాజుగౌడ్,మాజీ సర్పంచ్ యాదయ్య,నాయకులు తగరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



చౌటుప్పల్ : మొక్క నాటి నీరు పోస్తున్న గంగిడి మనోహర్ రెడ్డి, నాయకులు

చౌటుప్పల్ : పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శాగ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కట్ట కృష్ణ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడవేరు పాండు, కడారి అయిలయ్య, గుండెబోయిన వేణు, అమృతం దశరథ, గుర్రం రవీందర్, వంగాల రమాకాంత్, కానుగు కొండల్, ఆకుల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, రాజశేఖర్, కానుగు శేఖర్, గోపనబోయిన నరేష్, కనకాచారి, శివచరణ్‌చారి, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, మజ్జిగ నరేష్, బొజ్జ పవన్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుజిలాపురం గ్రామంలోని నర్సింహస్వామి దేవాలయంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు చాడ మంజుల, ప్రోగ్రాం కన్వీనర్ తీగల శ్రీధర్ గౌడ్, నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, అన్నెపు సత్యనారాయణ, కందుకూరి ప్రకాష్, ముత్తినేని తిరుమలేష్, బద్దం మహేందర్‌రెడ్డి, చేకూరి మల్లేషం, సజ్జనం మనోహర్, బీసు మధు, సోమేశ్వరి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, దోనూరి వీరారెడ్డి, బండమీది కిరణ్, నందగిరి జగత్‌కుమార్, గోల్లూరి యాదగిరి, లక్ష్మినారాయణ, శ్రీను, వెంకటేష్, నర్సింహ, ఉప్పుగుల గిరిబాబు, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయను స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు వనం అంజయ్య, బట్టె రమేష్, రేపాక లింగస్వామి, రాజయ, బెల్లి లింగస్వామి, వీరమల్ల నర్సింహ, ఐలాపురం అశోక్, మచ్చ మహేష్, వీరేష్, వేణు, శంకర్, సింహాద్రి, గణేష్, నాగరాజు, మల్లేష్, శివకుమార్, కిరణ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్,జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, సేవా పక్షం కన్వీనర్ మాలోత్ రమేష్,నాయక్, కందుకూరి చలమయ్య, రాజు గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ జయంతి కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్‌సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, నోముల గణేశ్, చింతల రామకృష్ణ, లక్ష్మన్, సీత మణికంఠ, జగదీశ్, వేణు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో 51వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరు వరకు రైతులు, చిరువ్యాపారులకు మొత్తం రూ.202.62 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.257.07 కోట్ల డిపాజిట్లు సేకరించినట్లు తెలిపారు. ఖాతాదారులకు అందిస్తున్న నాణ్యమైన సేవలను గుర్తించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి రెండు ఉత్తమ జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, బడుగు దానయ్య, బ్యాంక్ మాజీ చైర్మన్ కర్నాటి పాండు, కస్తూరి సుదర్శన్, రంగయ్యగౌడ్, సిద్ధిరాములు, బ్యాంకు వైస్‌చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు వెంకటబాలసుబ్రహ్మణ్యం,ఏలే హరిశంకర్, సూరెపల్లి రమేశ్, వేణు, కావ్య, భార్గవి, ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, నర్సింహ, రాంగోపాల్‌రావు, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మాజీ డీఎస్పీ నళినికి న్యాయం చేయాలి

భువనగిరి : మాజీ డీఎస్పీ నళినికి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో పాల్గొ ని మాట్లాడారు. కార్యక్రమంలో మధు, కృష్ణ, వినోద్, ఉదయ్, బాలకృష్ణ తదతరులు ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

రామన్నపేట : రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హన్మంత్ అన్నారు. గురువారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మల్లికార్జున రైస్‌మిల్లు సమీపంలో ఏర్పడిన గుంతల వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునుకుంట్ల లెనిన్, గొరిగె సోములు, ఆముద ఆంజనేయులు, అశోక్, రాములు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవీందర్

మోత్కూరు : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఇటికాల రవీందర్ ఎన్నికయ్యారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవనంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి : గొర్రెల, మేకల దొంగలను వెంటనే పట్టుకుని చర్యలు తీసుకోవాలని కోరుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం డీసీపీ అక్షాంశ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మద్దెపురం రాజు, దయ్యాల నర్సింహ, ఎల్లంల సత్యనారాయణ, జంగయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలి



చౌటుప్పల్ : ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి, దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని వలిగొండ చౌరస్తా నుంచి జాతీయ రహదారిపై పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, రేణుకుమార్, బీకేకే.చాదరి, కె.శివప్రసాద్ పాల్గొన్నారు.

అధికారం కోసమే అనైతిక పొత్తులు



మాట్లాడుతున్న మోతె పిచ్చిరెడ్డి

ఆత్మకూరు(ఎం): అధికారం కోసమే మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు అనైతిక పొత్తులు పెట్టుకున్నాయని డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి విమర్శించారు. మండలంలోని కూరెల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్. బీఆర్ఎస్ పార్టీలు పెట్టుకున్న అనైతిక పొత్తుకు నిరసనగా తాను మదర్‌డెయిరీ ఎన్నికల్లో పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరు కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. మదర్ డైయిరీ ఎన్నికల్లో రాష్ట్ర కమిటీకి తెలియకుండానే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం అవలంభిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అవగాహన లేని వ్యక్తి గుడిపాటి మధుసూదన్‌రెడ్డికి మదర్ డెయిరీని కట్టబెట్టడంతే ఒక ఏడాదిలోనే రూ. 11కోట్ల నష్టం వచ్చిందన్నారు. జిల్లా నాయకత్వంపై చర్యలు తీసుకోవాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వివరణతో పాటు కోరినట్లు ఆయన తెలిపారు.

బునాదిగాని కాల్వ పరిశీలన

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామం వద్ద బునాదిగాని కాల్వను గురువారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, నాయకులు బొల్లు యాదగిరి, నాయకులు కురుమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, రాచకొండ కనకయ్య, అన్నవరం నారాయణ, కురుమేటి సోమయ్య, మెతుకు సాయిలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలి



మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట: అక్రమ కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై పోరాటం చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం యాదగిరి లక్ష్మీనరసింహ స్వామిని ఆయన దర్శించుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యపై ఇటీవల అక్ర మ కేసులు పెట్టారని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లా రు. అక్కడే అల్పాహారం చేసి మాట్లాడారు. కార్యకర్తకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునిత, బూడిద భిక్షమయ్యగౌడ్, పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు.

శ్రీనివాసులుకు నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీనివాసులు

భువనగిరి : మండలంలోని ఎర్రంబెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం శ్రీనివాసులు గురువారం నేషనల్ టీచర్స్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసే ఈ అవార్డును హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం చేతుల మీదగా అవార్డును అందుకున్నారు.

మైసగోని కృష్ణకు..

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మైసగోని కృష్ణ నేషనల్ టీచర్ ఎక్స్‌లెన్స్ అవార్డు -2025 అందుకున్నారు. గురువారం హైద్రాబాద్‌లోని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, సెకండరీగ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రవిచంద్ర, మండల శాఖ ఉపాధ్యక్షుడు బాలబాబు, ప్రధానకార్యదర్శి శ్రీధర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు తదితరులు కలిసి అభినందనలు తెలియజేశారు.

వెండి కలిశాలు బహూకరణ..

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి వనపర్తికి చెందిన వేదవ్యాస్ రెండు వెండి కలశాలను గురువారం ఆలయాధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి అభిషేకానికి ఈ వెండి కలశాలను వినియోగించాలని వేదవ్యాస్ అధికారులను కోరారు.

మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

రామన్నపేట : మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సభ్యురాలు ఊట్కూరి శోభ డిమాండ్ చేశారు. గురువారం రామన్నపేటలో జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సమభావన సంఘాల్లోని సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేయాలనుకోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సమాఖ్య సభ్యులు అల్లపు దుర్గమ్మ, జంగమ్మ, లక్ష్మమ్మ, మంగమ్మ, పార్వతమ్మ, మౌనిక, సునీత, పవిత్ర, చందన, లీలమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో సమైఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పసుల కమలమ్మ, మంచాల పద్మ, బండి అనసూర్య, మంచాల సత్యమ్మ, పల్లపు మల్లమ్మ, మంచాల సువర్ణ, శివమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని ధర్నా

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల, భీమనపల్లి గ్రామాల మధ్య నెలకొన్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో కనుముకుల గ్రామం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెల్లికంటి జంగయ్య, కల్యూరి భిక్షపతి, కోట జనార్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, మేకల నర్సింహ, భూపాల్‌రెడ్డి, సామ నర్సిరెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.